



# కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం

హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) : బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్?కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయ్?లోని ఇవాన్ స్టన్?లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19వ తేదీన కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025 జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్?కు కేబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరంట్ల లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని చెనాక్షా గోరంట్ల గుర్తు చేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్?గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే తెలంగాణ వేదికగా భారత్?లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించే కాకుండా.. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని ఈ లేఖలో చెనాక్షా గోరంట్ల తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్?ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దడం అద్భుతమని అభివర్ణించారు. అలాగే ఔత్సాహికులైన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు సైతం తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని చెప్పారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ గత పదేళ్లలో రాష్ట్రార్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు. స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించడానికి కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఎంతో కీలక పాత్ర పోషించాయని ఈ సందర్భంగా చెనాక్షా గోరంట్ల ప్రశంసించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్ద కాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకు అనుభవాలను విద్యార్థులకు వివరించాలని ఆ లేఖలో కేటీఆర్?కు విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా.. పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో తమ యూనివర్సిటీ విద్యార్థులకు సూచనలు చేయాలని కోరారు.. కేవలం తమ విద్యార్థులకే కాకుండా, సదస్సుకు హాజరయ్యే యువ పారిశ్రామికవేత్తల్లో కూడా కేటీఆర్ ప్రసంగం స్ఫూర్తి నింపడం ఖాయమని చెనాక్షా గోరంట్ల ధీమా వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు: కేటీఆర్ ఆగ్రహం**

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న



భోజన పథకం సరిగా అందడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తాపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెట్టలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. మరోవైపు నిన్న(శుక్రవారం) పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికులపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. “పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష

# బత్తుల టార్గెట్ తెలిస్తే దిమ్మ తిరగాల్సిందే

హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) : జీవితంలో ఎవరైనా ఏం లక్ష్యంగా పెట్టుకొంటారు. మంచి ఉద్యోగం లేదా విదేశాలకు వెళ్లి బాగా డబ్బు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకొంటారు. కానీ ఇటీవల ప్రిజం పబ్ లో పోలీసులపై కాల్పులకు తెగబడి అడ్డంగా దొరికిపోయిన బత్తుల ప్రభాకర్ లక్ష్యాన్ని చూస్తే మైండ్ బ్లాంక్ కాదు.. అన్ని రంగులు ఈస్ట్ మన్ కలర్?లో కనిపిస్తాయి. పోలీసుల అదుపులో ఉన్న ఈ జగత్ కిలాడీ లీలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. బత్తుల ప్రభాకర్.. 100 మంది అమ్మాయిలను అనుభవించడం.. జీవిత కాలంలో రూ.333 కోట్లు సంపాదించడం.. ఇంజనీరింగ్ కాలేజీల్లో చోరీలు చేయడంతోపాటు విశాఖపట్నం జైలులోని ఖైదీలను కాల్చి చంపడం.. ఇలా అతగాడి లక్ష్యాలను చూసి పోలీసులు సైతం ఖంగు తిన్నారు. అయితే అతడిపై ఉన్న పాత నేరాల చిట్టాను పోలీసులు బయటకు దీశారు. దీంతో బత్తుల ప్రభాకర్?పై దాదాపు 80 కేసులు నమోదైనట్లు గుర్తించారు. అంతేకాదు అతగాడు.. రాహుల్ రెడ్డి అలియాస్ సర్వేష్ రెడ్డి అలియాస్ హర్ష రెడ్డి అలియాస్ బిట్టు తదితర మారుపేర్లతో చలామణి అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇలా పలు పేర్లతో చలామణి అవుతూ.. రెండు తుపాకీలను తన వెంట ఉంచుకొంటూ.. నెలకు సింపిల్ గా ఓ చోరీ చేయడం అలవాటుగా బత్తుల ప్రభాకర్ మార్చుకొన్నాడు. హైదరాబాద్ లో నెలకు రూ. లక్ష అద్దె చెల్లిస్తున్నాడు. అంటే అతగాడు నివసిస్తున్న ఇల్లు ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. త్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్ ని జిమ్ గా మార్చేసి నిత్యం ఫిట్ గా ఉండేలా ప్రయత్నిస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలింది. అంతేకాదు.. నెలకు రూ.10 వేలు ఇచ్చి.. వంట అమ్మాయిని సైతం పెట్టుకొన్నాడు. ఇంజనీరింగ్ కాలేజీలే లక్ష్యంగా చేసుకొని చోరీ చేస్తున్న అతడి వేస్తున్న స్కెచ్ లకు పోలీసులే నిశ్చేష్టులయ్యారంటే అతగాడి పని తనం ఏ రేంజ్ లో ఉందో స్పష్టమవుతోంది. 2013 నుంచి చోరీలు చేయడం ప్రారంభించిన బత్తుల ప్రభాకర్ స్వస్థలం చిత్తూరు జిల్లా. అతడు చోరీలు చేయడం ప్రారంభించిన తర్వాత...




దాదాపు ఏడుసార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే జైల్లో ఉన్న సమయంలో తనను వేధించిన ఖైదీలను హత్య చేయాలని ప్లాన్ సైతం వేశాడు. అందుకోసం బిహార్ నుంచి మూడు గన్ లతోపాటు 300 బుల్లెట్లను సైతం కొనుగోలు చేసి తెప్పించుకొన్నాడు. ఇక అతగాడి శరీరంపై 3 అంకె, శిలువ గుర్తుతోపాటు 100 అని పచ్చ బొట్టు సైతం పొడిపించుకొన్నాడు. అందుకు 3 అంటే 333 కోట్లు సంపాదించడమని, అలాగే 100 అంటే అమ్మాయిలను అనుభవించడమని పోలీసుల విచారణలో అతడు పేర్కొన్నట్లు సమాచారం. అతడు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని ఖరీదైన విల్లాల్లో నివసిస్తాడు. ఓ వేళ పోలీసులు లేదా ఎవరికైనా అతడి వ్యవహార శైలిపై అనుమానం వస్తే.. వెంటనే ఇల్లు మార్చేస్తాడు. అదీకాక పోలీసుల తనిఖీల్లో అతడి నివాసంలో వందలాది బుల్లెట్లు చూసి వారు అవాక్కయినట్లు సమాచారం. ఇక అతడు గన్ ఎలా కాల్చాలనే విషయాన్ని సైతం సొంతంగా నేర్చుకొన్నాడు. మరోవైపు 2020లో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అనంతరం ఆమెను వదిలేశాడు. తాజాగా ఒడిశాకు చెందిన యువతితో సహజీవనం చేస్తున్నాడు. ప్రిజం పబ్ లో కాల్పుల ఘటనను కొద్దిరోజుల ముందు ఆ యువతిని ఒడిశాకు పంపాడు. అయితే ఈ బత్తుల ప్రభాకర్ కోసం నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలిస్తున్నారు. ఇన్ని రకాలుగా చెడ్డ పనులు చేస్తూ.. అక్రమ సంపాదనతో దర్జాగా చలామణి అవుతోన్న అతడు జైలు నుంచి బయటకు వస్తే.. మళ్లీ పాత పంథానే అనుసరిస్తాడనే ఓ చర్చ సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆగని హైడ్రా దూకుడు.. ఏకంగా ఎయిర్ పోర్టు దగ్గరే

హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్ లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహ ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు . సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగం, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి.



పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి.

# సగం ఎంపీ సీట్లు ఇచ్చిన తెలంగాణకు అన్యాయం చేసేందుకేనా కేంద్ర బడ్జెట్: జిలుకర రవి కుమార్ మండిపాటు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, నవభూమి ప్రతినిధి–** గత పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సగం ఎంపీ సీట్లు బిజెపికి అందించినప్పటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ విమర్శించారు.రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రతిసారి పెద్దపెద్ద హామీలు ఇచ్చే కేంద్ర మంత్రుల మాటలు నీటి మూటలైనని ఇది కేంద్ర బడ్జెట్ ద్వారా మరోసారి రుజువైందని మండిపడ్డారు. పేద వర్గాలను పూర్తిగా ఈ ప్రభుత్వం విస్మరించిందని, పేదల సంక్షేమానికి నిర్దిష్టమైన ఎలాంటి కార్యక్రమాలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇది కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి ఇక్కడి బిజెపి ఎంపీలు ప్రశ్నించకపోవడం వల్లనే నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల తీవ్ర వివక్షత ప్రదర్శించారని దుయ్యబట్టారు.తెలంగాణ నుంచి 40000 కోట్ల జీఎస్టీ చెల్లిస్తున్నప్పటికీ నిధులు దేనికి కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి సంబంధించి పసుపు బోర్డు తో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పథకాలకు నిధులు కేటాయించకపోవడం దౌర్భాగ్యం అన్నారు. బడ్జెట్ లో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

# నేటి నుంచి కట్టమైసమ్మ జాతర మహోత్సవాలు





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** సూరారం కట్టమైసమ్మ జాతర మహోత్సవాలు ఈ నేల 8నుంచి 12వరకు జరుగనున్నాయి. ఈ నేల 8, సుప్రభాతం, పంచామృత, అభిషేకాలు, పుణ్యం వచనం,గణపతి పూజ, అంకురార్పణ, దీక్షాదారణ,అగ్ని ప్రతిష్ట,సవణజపం, హెూమాలు మధ్యాహ్నం కళ్యాణం, తలంబ్రాలు,ఓడి బియ్యం సాయంత్రం, సూరారం గ్రామంలో శ్రీ సూరారం ఖ గ్రామంలో రామాలయం గుడి నుంచి అమ్మవారి ఊరేగింపు జరుతారు. 9,ఉదయం అలంకరణలు, శ్రీచక్రార్చన, కుంకుమార్చన లు,ఒడి బియ్యం,మంగళహారతి బోనాలు మొక్కబడలుతదతర కార్యక్రమాలు జరుగుతాయి. 10,ను రంగం, భవిష్యవాణి,భూతబలి ,వేద మంత్రాలు,ఆశీర్చనాలు, సాయంత్రం సూరారం గ్రామం నుంచి పోతురాజు విన్యాసాలు,ఫలహారం బండి ఊరేగింపు,12,న మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రేవంత్ రెడ్డితో కలిసి మల్లు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, నవభూమి ప్రతినిధి–** కేంద్ర మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు లోక్‌సభ మాజీ సభ్యులు, డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఢిల్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపదాస్ మున్షి ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆరోగ్యానికి నిద్ర ఎంతో కీలక పాత్రను పోషిస్తుంది

■ మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్






**కూకట్పల్లి, ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** వ్యక్తి ఆరోగ్యానికి నిద్ర ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లిలో ఏర్పాటు చేసిన స్లీప్ థెరప్యూటిక్స్ క్లినిక్ ను ఆయనతో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ హర్షిణి ఎర్రబెల్లి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్ వంటి వ్యాధులకు నిద్రలేమి సమస్య కారణం కావొచ్చని వారు వివరించారు. అత్యాధునిక స్లీప్ లాబొరేటరీలను కలిగి ఉన్న అత్యాధునిక స్లీప్ సెంటర్ను స్థాపించినందుకు వారు డాక్టర్ హర్షినిని అభినందించారు. నిద్ర సమస్యల గురించి అవగాహన లేకపోవడం ఒక ప్రధాన సామాజిక సవాలుగా మిగిలిపోయిందని, అవగాహన, సాంకేతిక పురోగతి రెండింటినీ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. నిద్ర రుగ్మతల వల్ల కలిగే సామాజిక పరిణామాలు, గురక విడాకులకు సైతం దారితీసిన సందర్భాలు, ట్రాఫిక్ ప్రమాదాలకు కూడా కారణమైందని ఆయన గుర్తుచేశారు. నిద్రలేమిలో ఒత్తిడి పాత్రను ఎత్తిచూపారు, అవగాహన, లేకపోవడం వల్ల చాలా మందికి స్లీప్ థెరప్యూటిక్స్ సేవల గురించి తెలియదని అన్నారు. ప్రతిఒక్కరు దీని గురించి అవగాహన పెంచుకొని దీని బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. ఇప్పటికే బాధపడుతున్నవారు సరైన వైద్యం పొంది సమస్య బారి నుండి బయటపడాలని అన్నారు. స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ హర్షిణి ఎర్రబెల్లి మాట్లాడుతూ స్లీప్ థెరప్యూటిక్స్ అనేది అత్యాధునిక, ప్రత్యేక వైద్య సదుపాయాలతో కలిగియున్నది ఇందులో గురక, నిద్రలేమి, పగటిపూట నిద్రపోవడం, నిద్రలో నడవడం వంటి వివిధ నిద్ర రుగ్మతలతో బాదపడుతున్న వారికీ సమగ్ర చికిత్సను అందిస్తుంది. స్లీప్ థెరప్యూటిక్స్ మొదటి బ్రాంచ్ జూబ్లీహిల్స్లో స్థాపించామని, తమ రెండో బ్రాంచ్ను నేడు కూకట్పల్లిలో ప్రారంభిస్తున్నామని ఈ తరహా సెంటర్ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిది అని తెలిపారు. నిద్రలేమి సమస్యలపై అవగాహన పెంపొందించడంతో పాటు రోజువారీ జీవితంలో ఇది చూపే గణనీయమైన ప్రభావాన్ని అందరికి వివరించి అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్యం పై ప్రచారం నిర్వహించి ఈ సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన వైద్యం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ సెంటర్ ను ప్రారంభించానని తెలిపారు

# జీసీసీల వృద్ధిలో ఏఐ ప్రముఖ పాత్ర వహిస్తుంది

# 'ఫోర్త్ వర్డ్స్" పేరుతో జీసీసీ రౌండ్ టేబుల్ సమావేశం







**ఖైరతాబాద్ ఫిబ్రవరి 7 (నవభూమి ప్రతినిధి)–** జీసీసీల వృద్ధిలో ఏఐ ప్రముఖ పాత్ర వహిస్తుంది: "ఫోర్త్ వర్డ్స్" పేరుతో జీసీసీ రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్: గ్లోబల్ కేపెబిలిటీ సెంటర్(జీసీసీ)ల పరివర్తన, అభివృద్ధిలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని కాగ్నిజెంట్ సంస్థ వ్యవస్థాపకుడు, మాజీ సీఈఓ ఫ్రాన్సిస్కో డిసౌజా అన్నారు. ఇంజినీరింగ్ సంస్థ గాలెంట్ ఆధ్వర్యంలో రాయదుర్గంలో ఫోర్త్ వర్డ్స్ పేరుతో జీసీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారుపార్చ్యూన్ 200 సంస్థలకు చెందిన 12 మంది, ఫార్చ్యూన్ 500 నుంచి 25 మందికి పైగా జీసీసీల అధినేతలు హాజరయ్యారు. భారత్లోని జీసీసీలలో ఏఐ ఆధారిత సాంకేతికత వైపు మార్పు చెందడంపై చర్చించేందుకు వారిని ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. పాన్సిస్కో మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత పారిశ్రామిక ఆవిష్కరణల ద్వారా జీసీసీలు ముందుకు సాగాలన్నారు. గాలెంట్ సీఈఓ అశ్విన్ భరత్ మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో ప్రపంచ సేవలు, వృత్తిపరమైన మార్పులు, అభివృద్ధి చెందుతున్న సేవా నమూనాలపై ఏఐ చూపుతున్న ప్రభావంపై నేతలకు అవగాహన కల్పించడం, పరిశ్రమల మధ్య పరస్పర సహకారానికి ఇలాంటి సమావేశాలు దోహదం చేస్తాయన్నారు. తద్వారా ఏఐ ఆధారిత ఆవిష్కరణల్లో భారత్ ను నాయకత్వ స్థానంలో నిలుపుతాయని చెప్పారు. వాస్తవ విజయాల కోసం జీసీసీలు, సంస్థలు ఒకటిగా పనిచేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఏఐ స్వీకరణ నేపథ్యంలో జరిగే మార్పులకనుగుణంగా జీసీసీలను అదే వేగంతో ముందుకు నడిపించాలని చెప్పారు. జీసీసీలు తమ ఆపరేషన్లను సంప్రదాయ సేవలందించే కేంద్రాల నుంచి ఏఐ ఆధారిత వ్యూహాత్మక నవీకరణ హబ్ లుగా పరివర్తన చెందుతున్న తీరును థాట్ లింక్స్ సీఈఓ సుమీత్ చాబ్రియా విశ్లేషించారు

# కిన్నెరసాని కాలువలో కలకలం రేపిన మొసలి

**పాల్వంచ ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ లోని కెటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, మండలం లోని కిన్నెరసాని రిజర్వాయర్ నుండి నీటిని తరలించే కాలువలోఓ ముసలి శుక్రవారం కల కలం రేపింది. స్థానికుల, ప్రత్యేక్ష సాక్షుల కథనం మేరకు వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మండల పరిధి లోని కిన్నెరసాని లో గల రిజర్వాయర్ నుండి, పాల్వంచ లో ఉన్న కెటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి అవసరమయ్యే నీటిని ప్రత్యేకంగా దీని కోసమే తయారు చేసిన కాలువల ద్వారా తరలిస్తుంటూరు. అయితే శుక్రవారం కొంతమంది కాలువ వద్దకు తమ అవసరాలు తీర్చు కునేందుకు వెళ్లిన కిన్నెరసాని ప్రాంత ప్రజలకు కాలువలో ముసలి కనిపించడం తో ఒక్కసారి గా భయాందోళనకు గురైయ్యారు. విషయాన్నీ పక్కనే ఉన్న అటవీశాఖాది కారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. పై అధికారుల సూచనల మేరకు కాలువలో ఉన్న ముసలిని కొంత మంది జాలరులు వల వేసి పట్టుకున్నారు. పట్టుకున్న ముసలిని అటవీ శాఖాది కారులు తిరిగి కిన్నెరసాని రిజర్వాయర్ లో వదిలి వేశారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సహజంగా అయితే కిన్నెరసాని ప్రాంతానికి చెందిన కొంతమంది తమ అవసరాల కోసం కాలువ వద్దుకు వచ్చి, స్నానాలు చేసి, బట్టలు ఉతుక్కొని వెళుతుంటారు. అంతే కాకుండా పర్యాటకులు, పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు కూడ కాలువ వద్దకు చేరుకొని స్నానాలు చేస్తుంటారు. ముసలి ముందుగానే కనిపించటం తో సరిపోయింది, లేకపోతే ఎంత పెద్ద ప్రమాదం జరిగేదొనని ప్రజలు అనుకుంటున్నారు. అసలు కాలువలోకి ముసలి ఎలా వచ్చిందో నన్న అనుమానలు తలెత్తు తున్నాయి. రిజర్వాయర్ నుండి కేటీపిఎస్ కు నీటిని వదిలే దగ్గర వాల్స్ ఉంటాయి. మరి ముసలి ఎలా నీటిలోకి వచ్చి ఉంటుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కిన్నెరసాని వద్దనే ముసలి కాలువలో కనిపించగా, గతంలో కరక వాగు గ్రామం వద్ద ఉన్న ఇదే కాలువలో కనిపించింది. ముసళ్ల ద్వారా పెను ప్రమాదం జరుగక ముందే అసలు ఈ ముసళ్ళు కాలువల్లోకి ఎలా వస్తున్నాయో..

## ఐకమత్యమే మహాబలం

### బీసిలను రాజకీయంగా చైతన్య పరచడమే నా ముఖ్య ఉద్దేశం

### మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నరసింహారావు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మనబిఆలోచనబిఆధ్వర్యంలో, ఫిబ్రవరి 01- నుండి 09 వరకు, జరిగే వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా, ఈరోజు నాగోల్ లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయ%శీ%లో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన, ముదిరాజ్ బికులస్తులబిఆత్మీయబిసమ్మేళ నములో సభా అధ్యక్షులు, పోల్కం లక్ష్మి నారాయణ నర్సింగరావు మాట్లాడుతూ ముదిరాజులు పేరులోనే ఉంది రాజరికం అందుకని దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా చైతన్యం కావాలి జలములోని చాపలను పట్టి భూమి మీద వదిలినట్టుగా రాజకీయం లో కూడా చతురతను చాటాలని పిలుపునిచ్చారు స్థానిక సంస్థలలో పోటీకి సిద్ధంగా ఉండాలి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీనివాస్ ముదిరాజ్ కే దేవేందర్ జి , దొంత ఆనందం, పృద్విరాజ్ ముదిరాజ్ అమరేందర్ ముదిరాజ్ ఎస్. రవీందర్ ముదిరాజ్ ముదిరాజ్ కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు పాల్గొనడం జరిగింది. ముదిరాజ్ కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## లక్షల డప్పులు - వేల గొంతుల కార్యక్రమం





**హైదరాబాద్, ఫిబ్రవరి 7, నవభూమి ప్రతినిధి-** లక్షల డప్పులు - వేల గొంతుల కార్యక్రమ రాష్ట్ర కో ఆర్డినేటర్ల ప్రెస్ మీట్ ఈ రోజు అనగా 7రోజున ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగింది ఈ ప్రెస్ మీట్ లో గౌరవ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అలాగే డిజిటల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు అలాగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమ నిర్వహణ కమిటీ గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పలువు జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది

## హెూలీ వుడ్‌ను జయప్రదం చేయండి

### ఆరోరా విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు

**పాల్వంచ ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** వచ్చే నెల 14న జరిగే హెూలీ వుడ్ ను జయప్రదం చేయాలని అరోరా విద్యా సంస్థల చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శుక్రవారం పట్టణం లోని అరోరా కళాశాలలో మరి కొంతమందితో కలిసి సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, అందులో హెూలికి ఒక ప్రత్యేకత వుందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారన్నారు. పాశ్చాత్య సంస్కృతిలో పండగల విలువలను తెలియజేసే ఉదేశ్యంతో మెట్రో నగరాలకే పరిమితమైన హెూలీ వుడ్ సెలబ్రేషన్స్ ను కొత్తగూడెం పట్టణంలో మొట్ట మొదటి సారి ఏర్పాటు చేసిన ఏమ్.కె.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ను అభినందించారు. హెూలీ వుడ్ కార్యక్రమానికి మావంతు గా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, గోగిళ్ళ గణేష్, బన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నాయక్ నగర్ శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ

# వార్షిక మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఫ్రిబవరి7: (నవభూమి ప్రతినిధి)** సుభాష్. భాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ లో గల శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ వార్షిక మహెూత్సవం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ఎస్. ఆర్. నాయక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతిసమృద్ధిగా జీవించేలా ఆశీర్వదించాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్,కొంపల్లి మున్సిపల్ బి. ఆర్. ఎస్. పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్,నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ,పీ.వి. భాస్కర్ రెడ్డి,హరిబాబు యాదవ్,పూర్ణ చందర్ గుప్త , జగతయ్య, అనిల్, రామకృష్ణ, దుర్గారావు, మహేందర్ రెడ్డి, వల్లూరి ప్రసాద్, రాజేష్, ఆలయ కమిటి సభ్యులు. బొబ్బా రంగారావు, బొబ్బ ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, ఆలూరి వెంకట శేషయ్య మరియు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రవేశ పరీక్షల ప్రాథమిక కీ అభ్యంతరాలకై నిర్ణయించిన

# రూ.500ల ఫీజును రూ.200లకు తగ్గించాలి

■ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రవేశ పరీక్షల ప్రాథమిక కీ అభ్యంతరాలకై నిర్ణయించినటువంటి రూ.500 ల ఫీజును రూ.200లకు తగ్గించాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు రాహుల్ నాయక్, శివ కృష్ణ లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ ఏరియాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం బృందం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ పరిపాలన భవనం లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య నిమిత్తం ప్రభుత్వం వివిధ రకాల ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. నిర్వహించే క్రమంలో కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని అభ్యర్థులకు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కాకుండా చూడాలని కోరారు. ప్రాథమిక కీ అభ్యంతరాలకై ఈ సంవత్సరం నుండి నిర్ణయించిన 500 రూపాయల ఫీజు చెల్లించాలని నిర్ణయించారని, దాని కారణంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఒకవేళ నిజమైన సందేహాలు ఉన్నప్పటికీ అభ్యంతరాలు వ్యక్తం చేయడానికి ధైర్యం చేయకపోవచ్చు అని, అందుకోసం గాను ఆ 500 రూపాయల ఫీజును రెండు వందల రూపాయలకు కుదించాలన్నారు. ప్రవేశ పరీక్షలకు ఇస్తున్నటువంటి హాల్ టికెట్ లోనే క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేసి స్కాన్ చేయడం ద్వారా పరీక్ష కేంద్రం యొక్క లొకేషన్ ను చేరుకునే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. లక్షలాది మంది విద్యార్థులు హైదరాబాద్ మహానగరంలోనే ప్రవేశ పరీక్షలు రాస్తున్నందున ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రముఖమైన ఏరియాలలో( అబిడ్స్, మెహెది పట్నం, కొంపల్లి, మొయినాబాద్, ఎల్ బి నగర్, ఉప్పల్) కొన్ని హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి అభ్యర్థులను విద్యార్థులను గైడ్ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినటువంటి ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి చాలావరకు ప్రాథమిక కీపై వస్తున్నటువంటి అభ్యంతరాలు కొన్ని ఇన్స్టిట్యూట్ వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నందుకు గాను, వారిని కట్టడి చేయడానికి, నిజమైన విద్యార్థి యొక్క అభ్యంతరాలు తీసుకోవడానికి మేము ఏళ్ల వేళలా సిద్ధం గా ఉంటామని, అందుకు గాను ఆయా ఫీజు నిర్ణయించామని, ఆయా అభ్యంతరాలు నిజమైతే వారు ఫీజును తిరిగి ఇవ్వటానికి కూడా ఆమోదించామని తెలిపారు, క్యూఆర్ కోడ్ ద్వారా లొకేషన్ చేరుకునే విధంగా సంబంధిత పరీక్షలను నిర్వహించే ఏజెన్సీ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. హెల్ప్ డెస్క్ ల విషయంపై సంబంధిత ప్రవేశ పరీక్షల అధికారులు, కన్వీనర్ల తో చర్చించి ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకురాలు ఇంద్రాణి, హేమంత్ సిద్ధార్థ, దుర్గాప్రసాద్, బూర్ల తనూజ్, జవ్వాజీ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలి

**కామేపల్లి, నవభూమి,ఫిబ్రవరి 7 :** కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగూడెం పింజమడుగు, పొన్నెకల్లు, బండిపాడు, మద్రిగూడెం గ్రామాలలో అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సారధ్యంలో అధ్యక్ష,ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను గురువారం ఎన్నిక చేయటం జరిగింది. ప్రత్యేక సమావేశం నిర్వహించి అందరి సమక్షంలో ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోవడం జరిగింది. మద్రిగూడెం గ్రామంలో అధ్యక్షులుగా రాయల జగన్నాథం,ఉపాధ్యక్షులుగా చల్ల వీరన్న,తాళ్లగూడెం బాధ్యులుగా రాజేంద్ర, పింజరమడుగు లో ఎస్. వెంకన్న,ఎస్. అంజయ్య, రాయల కోటయ్య బండిపాడు గ్రామం లో చల్లా రవిని బాధ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా పొన్నెకల్లు గ్రామం లో అధ్యక్షులుగా దండుగుల నాగయ్య, ఉపాధ్యక్షులుగా సిహెచ్ నాగేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య,మండల అధ్యక్షులు రాయల వీరన్న, ఉపాధ్యక్షులు చల్లా వీరన్న, సహాయ కార్యదర్శులు బి. ఎల్లయ్య,డి. నాగేశ్వరరావు,సిహెచ్ రమేష్,వి. సూర్యనారాయణ,ఎస్ మల్లయ్య, కోశాధికారి బి. శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు బి. ఎల్లయ్య, రాజు, ప్రచార కార్యదర్శి సిహెచ్ రవి, పాల్గొన్నారు. వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని,రాబోవు ఎన్నికలలో దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో సీట్ల ను కేటాయించాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసిన అసెంబ్లీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** బిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , ఈరోజు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ . తారక రామారావుని నర్సింగి జయభేరి టెంపుల్ ట్రీ కాలనీలోని తన నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారితో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే. తారక రామారావు గారికి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకాన్ని పార్టీపై ఉన్న విశ్వాసానికి, ప్రజల సేవకు అంకితం చేస్తానని, తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ నాయకత్వం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు

# శ్రీనివాస్ చారి కుటుంబానికి అండగా ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ యాచారం ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, శ్రీనివాస్ కుటుంబానికి రు. 5 వేల ఆర్థిక సాయం అందజేత



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 (నవభూమి ప్రతినిధి):** ముమ్మడి శ్రీనివాసాచారి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ముమ్మడి శ్రీనివాసాచారి మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నోల యాదయ్య, కొప్పుల వెంకటేష్ గౌడ్, దర్శనం రాజు, కారింగ్ శంకర్ ముదిరాజ్, గణేష్ గౌడ్, నర్సింహా, దూసరి శివ కుమార్, దేరంగుల శివ లింగం, శ్రీనివాస్ చారి కుటుంబ సభ్యులు, ఇందిరమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**చర్ల ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 130 మంది నిరు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలి ప్రకాష్, చర్ల ఎస్ ఐ కేశవ్, లు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంతాలలో అధ్యాపకుల కొరతను అధిగమించేందుకు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించాం

- జేఎన్‌టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి
- విద్యా మార్గాన్ని వేగంగా మెరుగుపర్చడమే లక్ష్యం
- విద్యను 15 శాతం నుంచి 20శాతం వరకు ఇతర గ్రామీణ అనుబంధ కళాశాలల విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ఈ ఆన్‌లైన్ తరగతుల రూపకల్పన
- త్వరలో మరిన్ని కళాశాలలకు ఈ అవకాశాన్ని విస్తరించే అవకాశం ఉంది





**కూకట్పల్లి, ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** గ్రామీణ ప్రాంతాలలో అధ్యాపకుల కొరతను అధిగమించేందుకు ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించామని జేఎన్‌టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) గ్రామీణ ప్రాంతాల అనుబంధ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు శుక్రవారం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. వి. నరసింహా రెడ్డి సమన్వయంతో ప్రత్యేకంగా ఆన్‌లైన్ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం జేఎన్‌టీయూహెచ్-యూసీఈఎస్‌టీ ప్రిన్సిపాల్ కార్యాలయంలోని కమిటీ గదిలో అధికారికంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి (ఇన్‌ఛార్జి) ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అనుబంధ కళాశాలల విద్యార్థుల కోసం ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించి విద్యా మార్గాన్ని వేగంగా మెరుగుపర్చడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు, హైదరాబాద్ ప్రధాన క్యాంపస్ లో బోధిస్తున్న నిపుణుల బోధనను అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధాన క్యాంపస్‌లో అందించబడుతున్న విద్యను కనీసం 15% నుంచి 20% వరకు ఇతర గ్రామీణ అనుబంధ కళాశాలల విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ ఆన్‌లైన్ తరగతులు రూపొందించామన్నారు. ఈ తరగతులు శుక్రవారం, శనివారం లేదా అధ్యాపకుల అందుబాటులో ఉన్నప్పుడు నిర్వహించబడతాయని వివరించారు. పాఠశాలల్లో అధ్యాపకుల కొరతను దృష్టిలో ఉంచుకొని. కొంత మంది కళాశాలలు అధ్యాపకుల నియామక సమస్యలను ఎదుర్కొంటున్నాయని, దీని ప్రభావం విద్యా ప్రమాణాలపై పడుతోందని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు, జేఎన్‌టీయూహెచ్ ప్రధాన క్యాంపస్ నుండి ఆన్‌లైన్ తరగతులను అనుబంధ కళాశాలలకు అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి విద్యార్థి, వనపర్తి, సిరిసిల్ల, మహబూబాబాద్ లేదా ఇతర ఏదైనా అనుబంధ కళాశాలలో చేరిన విద్యార్థులకు, ప్రధాన క్యాంపస్‌లో అందించే నాణ్యమైన విద్యను అందించాలని ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారు. జేఎన్‌టీయూహెచ్ యొక్క విద్యా ప్రతిష్టను, అకడమిక్ స్థాయిని మరింత పెంచేందుకు, అందుబాటులో ఉన్న ఈ-వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఈ తరగతులను అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమేనని, త్వరలో మరిన్ని కళాశాలలకు ఈ అవకాశాన్ని విస్తరించే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యా సమానత్వం దిశగా ఒక కీలక ముందడుగు, ప్రాంతం మీద ఆధారపడకుండా ప్రతి జేఎన్‌టీయూహెచ్ విద్యార్థికి నాణ్యమైన బోధన, అకడమిక్ మద్దతు అందించేందుకు ఇది ముఖ్యమైన చర్య అని అన్నారు. ప్రస్తుతం జేఎన్‌టీయూ హెచ్-సిరిసిల్ల, జేఎన్‌టీయూ హెచ్-వనపర్తి కళాశాలలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని, త్వరలో మరికొన్ని కళాశాలలు కూడా ఈ అవకాశాన్ని పొందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క భాగంగా, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన డా. ఈ. హేమలత రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఆపరేటింగ్ సిస్టమ్ అనే అంశంపై ఆన్‌లైన్ తరగతిని నిర్వహించారు. అధికారులు, ఈ ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు నిపుణుల బోధన అందించడానికి, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ కోరుతోంది. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై కీచక ప్రధానోపాధ్యాయుడు లైంగికదాడి

- నాలుగు రోజుల తరవాత వెలుగులోకి ఘటన
- లయోలా ప్రిన్సిపాల్ దినవన్ రావ్ పై పోక్సో కేసు నమోదు
- కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేయాల్సిన ఆ ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో చదివే విద్యార్థినిపై కన్నేశాడు. తరచూ లైంగిక వేధింపులకు పాల్పడడంతో పాటు నాలుగు రోజుల క్రితం లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ అమానుష సంఘటన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపేటలోని ఉన్న లయోలా మోడల్ హై స్కూల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించి వివరాలు.. ఇబ్రహీంపట్నంలో లయోలా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినావన్ రావ్ అదే పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని (16) పై లైంగికదాడి చేశాడు. సాయంత్రం ఇంటికి వెళ్ళిన బాలిక తన తల్లితో విషయం చెప్పగా ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడైన దినావన్ రావు పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. ఈ సంఘటన జరిగి దాదాపు నాలుగు రోజులు గడుస్తున్న సమాచారం బయటకు రాకుండా పోలీసులు గొప్యంగా వ్యవహరించించినట్లు తెలుస్తోంది. గతంలోనూ విద్యార్థినిలను లోబర్చుకొని అత్యాచారం చేసినట్లుగా అతనిపై అనేక ఆరోపణలున్నాయి. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. తాజా ఘటనలో తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పిఎస్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితమే మంగళ్ పల్లిలో విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన మరువక ముందే మరో విద్యార్థినిపై లైంగిక దాడి చర్చనీయాంశం అయ్యింది

**కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటనపై విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. మున్సిపల్ కేంద్రంలోని దినావన్ రావు ఇంటిముందు, లయోలా మోడల్ హై స్కూల్ ఎదుట ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారులు పాఠశాలకు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క సారిగా పాఠశాలలకు తోసుకుపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు.. విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. చివరకు వారిని నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## లయోలా స్కూల్ ప్రిన్సిపాల్‌ను కఠినంగా శిక్షించాలి

### ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ

### అఘాయిత్యాలు జరగకుండా చర్యలు చేపట్టాలి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 (నవభూమి ప్రతినిధి):** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన లయోలా మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినావన్ రావును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పి ప్రయోజకులను చేయాల్సిన ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇలాంటి చర్యలకు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో తల ఎత్తుకొని ఎలా బ్రతకాలో మంచి ప్రవర్తన నేర్పవలసిన ఉపాధ్యాయుడు కామందుడుగా మారి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడడం దారుణం అన్నారు. ఈలాంటి ఘటనలు తలదించుకునేల ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ అలసత్వం వల్లే రోజు రోజుకు మహిళలు, యువతులు, బాలికలు, విద్యార్థినిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి అగాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సత్వరమే పోలీసు వ్యవస్థ స్పందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థినిపై దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన ఇబ్రహీంపట్నం లయోలా మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినవణరావు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## ప్రజావాణి కార్యక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 , నవభూమి ప్రతినిధి–** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 4901 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 157, విద్యుత్ శాఖ కు సంబంధించి 105, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 30, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2865 దరఖాస్తులు వచ్చాయి, పౌర సరఫరాల శాఖ కు సంబంధించి 1640 (రేషన్ కార్డులు) దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 109 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

## శివ స్వాముల మహా పడి పూజ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సంగమేశ్వరం సేవా సమితి వారు ఏర్పాటు చేసిన శివ పడి మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ మహా పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామరాజు, నాయకులు నల్తూరి కృష్ణ, భీమ్ సింగ్, యువ నాయకులు విష్ణు యాదవ్, హాజీ, గణేష్, మరియు స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు





## కొంపల్లి దుర్గమ్మ మహంకాళి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్








**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని దుర్గమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ మహాకాళి కళ్యాణోత్సవం వేడుకలలో ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొంపల్లి ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, ఇటువంటి భక్తి కార్యక్రమాలు ప్రజల మనోభావాలకు శక్తినిచ్చేలా, సమాజంలో సానుకూల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజి కౌన్సిలర్ జంధా మంజుల కుమార్ గౌడ్, కృష్ణా గౌడ్, లక్ష్మణ్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పరికిచెరువును కాపాడుకుందాం: చెరువుల పరిరక్షణ కమిటీ







**కుత్బుల్లాపూర్ – ఫిబవరి 7:(నవభూమి ప్రతినిధి )** పగద్గిరిగుట్ట,కూకట్పల్లి, గాజులరామారం ప్రాంతాలకు విస్తరించి ఉన్నపరికిచెరువు అన్యాక్రాంతమయి తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ఒకవేళ కాపాడుకోలేకపోతే గత సంవత్సరం బెంగళూరులో జరిగినటువంటి ఆ నీటి కొరత ఏర్పడి ప్రజలు మంచినీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ,కూకట్పల్లి,జగద్గిరిగుట్టప్రాంతవాసులందరూ ఈ చెరువు పరిరక్షణ కొరకు తమ వంతుగా పాటుపడాలని నేడు మక్దుమ్ నగర్ లో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. 62 ఎకరాలు,ఉండాల్సిన పరికిచెరువు నేడు కబ్జాలు గురి కావడం వల్ల 10 నుంచి 15 ఎకరాల లోపు మాత్రమే ఉన్నదని ఇప్పటికైనా దీన్ని కాపాడుకోలేకపోతే రానున్న రోజుల్లో సమస్యలు ఏర్పడతాయని కాబట్టి వెంటనే పరికిచెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని కమిటీ భావించింది. మూడు వారాల క్రితం హైడ్రా కమిషనర్ పరికిచెరువుని సందర్శించి పరికిచెరువును కాపాడుతానని గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది కానీ నేడు మళ్లీ భూకబ్జాదారులు పరికిచెరువులో మట్టిని పోసి పుడుస్తున్నారని ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారికి, అదేవిధంగా ప్రజాదర్బార్ లో కూడా కంప్లైంట్ చేసి పరికిచెరువు కాపాడటం పనిచేస్తామని, దానికి రాజకీయ పార్టీల నాయకులు,పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉమా మహేష్, సాయి కుమార్ పంతుల, పవన్, జంబు,మోహన్ ప్రభాకర్ పాల్గొన్నారు

## ఉద్యోగులను భయపెడుతున్న సర్కార్: బీఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, నవ భూమి ప్రతినిధి–** పదవీ విరమణ అంటే ఉద్యోగులు భయపడుతున్నారు ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురి అవుతున్నారు జనవరి 25 వరకు 8,764 మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు వారికి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి రూపాయి రాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగులను భయాందోళనకు గురి చేస్తుంది గత మార్చి నుండి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రాలేదు పెన్షనర్లు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు రిటైర్డ్ అయిన ఉద్యోగులు సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతున్నారు కొంతమంది ఉద్యోగులు హైకోర్టులో కేసు వేశారు కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రిటైర్డ్ అయిన ఉద్యోగులను అదే రోజు వారికి బెనిఫిట్స్ ఇచ్చారు కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు రావడం లేదు అంగన్ వాడీ,ఆశా వర్కర్ల జీతాలు పెంచుతామని చెప్పి మాట తప్పారు 14 నెలలు అయినా ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలేదు 35 సార్లు సీఎం రేవంత్ రెడ్డికి ఢీల్లి వెళ్లి వచ్చారు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు నిధులు తేలేకపోయారు కులగణన,ఎస్సి వర్గీకరణపై ఎవరూ సంతృప్తిగా లేరు కులగణన సర్వేను చింపివేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీఅంటున్నారు రాష్ట్రంలో 7వ గ్యారెంటీగా నిర్బంధం కొనసాగుతోంది పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా రాకపోవడం సీఎం చేతగానితనం కాదా సీఎం రేవంత్ రెడ్డి స్వంత పార్టీని ఒప్పించి మంత్రివర్గ విస్తరణ చేయలేని పరిస్థితిలో ఉన్నారు పెన్షనర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది

# రేపు రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం




**కూకట్పల్లి, ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్ పల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు జంట నగరాలలో నడుము, వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్షు, ఆర్ ప్రసాద్ చే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్రే , బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడుతుందని తెలిపారు. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడుతుందన్నారు. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరారు. ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడుతుందన్నారు

# డంపింగ్ యార్డ్లో బయో మైనింగ్ పనులను పరిశీలించిన ఆర్డిఎం జె శ్రీనివాస్ రావు







**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** తిడిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర పోచంపల్లి సర్వేనెంబర్ 120 వద్ద గల డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ పనులను ఆర్ డిఎమ్, హైదరాబాద్ జె .శ్రీనివాస్ రావు గారు పరిశీలించినారు, సాగర్ మోటార్స్ కంపెనీ వారు చేపట్టిన ఈ బయోమైనింగ్ పనులను పరిశీలించినారు, 90 శాతం పూర్తయిన పనులపై ఆశాభావం వ్యక్తపరిచినారు, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సాగర్ మోటార్స్ కంపెనీ ని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్, మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, మున్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన రూ.15వేల కోట్ల నిధుల కోసం కృషిచేయండి

## ■ ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, నవభూమి ప్రతినిధి** తెలంగాణ భవన్,న్యూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్, బుక్లెట్స్ అందజేత న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.15వేల కోట్ల నిధులు వచ్చేలా కృషిచేయాలని పార్లమెంటు సభ్యులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్కమార్క దిశానిర్దేశం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025%-%26 బడ్జెట్ లో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్కు అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.5.50లక్షల కోట్లు రావాల్సి ఉందని, అందులో తెలంగాణకు రావాల్సిన వాటా నిధులు రూ.15వేల కోట్లు ఉన్నాయని ఎంపీలకు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో అందుబాటులోవున్న ఎంపీలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలపై వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రధానంగా కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య,పట్టణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల నుంచి రాష్ట్రానికి నిధులు



రావాల్సి ఉందని ఎంపీలకు ఉప ముఖ్యమంత్రి వివరించారు. అదే విధంగా కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ పనులు,నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన బుక్లెట్లను ఎంపీలకు ఈ సందర్భంగా అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురామిరెడ్డి, చామల కిరణ్కుమార్రెడ్డి, బల రాం నాయక్, సురేష్ షెట్కార్, అనిల్కుమార్ యాదవ్, కడియం కావ్యలతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు

# కబడ్డీ పోటిలను ప్రారంభించిన ట్రస్మా రాష్ట అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** టస్మా కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్స్ లో భాగంగా రెండవ రోజున ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని కబడ్డీ ఖోఖో క్రీడలను ప్రారంభించారు ఈ స్పోర్ట్స్ మీట్ లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా కబడ్డీ,ఖోఖో,లతో పాటు పాటల పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస చారీ ప్రధాన కార్యదర్శులు జి తిరుపతి రెడ్డి కే నర్సి రెడ్డి కోశాధికారి కే శ్రీకాంత్ గార్లు గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్ , ప్రధాన



కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్ బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ అశోక్ జిల్లా కోశాధికారి పరశు రామ్ గౌడ్ మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి పవన్ కుమార్ మేరీ రేణుక కే శ్రీనివాస్ పర్వీన్ సుల్తానా సారిక మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బా రెడ్డి రవి రాజా బల్వాన్త్ అరుంధతి శకుంతల సాయి కుమార్ రాష్ట్ర బాద్యులు ఈశ్వర్ రెడ్డి బాలరాజు జి యస్ రాజు జిల్లా బాద్యులు షబానా అఫ్రోజ్ ,వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** యోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం లో కుత్బుల్లాపూర్ గ్రామస్థులు ట్రాఫిక్ సమస్య వల్ల ట్రాఫిక్ సమస్యతో ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని సీనియర్ సిటిజన్స్ తెలియజేయడంతో కుత్బుల్లాపూర్ డీసీ నర్సింలు ,జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్తో కలిసి కుత్బుల్లాపూర్ గ్రామం లో పర్యటంచిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో వీరా రెడ్డి,పెద్ది మల్లేష్,గోపాలకృష్ణ,మురళి,శ్రీరాములు,నర్సింలు,ఉలిపి సత్తయ్య,నార్లకంటి నాగేష్,బండిబిక్షపతి,రాంరెడ్డి,నరహరి,బుచ్చి రెడ్డి,రఘుపతి రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,ప్రవీణ్,శ్రవణ్,శివ తదితరులు పాల్గొన్నారు





## నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):**నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేద పండితులు నవీన్ శర్మ బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి. గోవిందరావు సత్యనారాయణ. మల్లికార్జున్. పితాని శ్రీనివాసరావు. జగదీశ్వర్ గుప్తా. దేవేందర్ గుప్తా. రాము జీతయ. పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానికులు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకున మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

## పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం 130 డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బా రంగ రావు మాజీ కౌన్సిలర్, గోపాల్ రెడ్డి, ప్రసాద్, చారి, సీతారామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరణ్ , చారి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**గుండాల ఫిబ్రవరి 6 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, ప్రజాపంథా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో దుయ్యబట్టారు. సంవత్సరానికి ఒక్క రైతుకు 12 వేల రూపాయలు ఇస్తామని ఇవ్వకపోగా రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి హామీ పనులు మండలంలో ప్రారంభమవుతున్నాయి. అయితే ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఉపాధి పనులకు వచ్చేవారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులే ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేనందున పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధి హామీని నమ్ముకుని జీవిస్తున్నారు. అయితే పని ప్రదేశాలలో మంచినీరు నీడ మెడికల్ కిట్లు తదితర కనీస సౌకర్యాలు లేనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా పార గడ్డపార తట్టలు తదితర పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిలి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. లిరూ 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు %జవీ=ఖీ - ూజ% మంజూరి పత్రాలను కేసి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో %చీవీజ% కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు

## బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం తరపున ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 7:(నవభూమి ప్రతినిధి):** యోజకవర్గం, 132వ వార్డు, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం సమ్మయ్యనేత , తమ కాలనీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వివేకానంద కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన సందర్భంగా, ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఈ పదవికి మరింత గౌరవం తీసుకురావాలని, పార్టీ మరియు అధినేత కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.సమ్మయ్యనేత మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో తమ కాలనీ అభివృద్ధిలో నిర్లక్ష్యం కనిపించిందని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ కాలనీలో అడిగిన వెంటనే మురికినీటి కాలువల మరమ్మతులు, 62 లక్షల రూపాయలతో రెండు పార్కుల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తమ కాలనీ అభివృద్ధికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ఆయనకు మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు..

## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ 127 వజయంతి వేడుకలు

**బూర్గంపాడు ఫిబ్రవరి 7 నవభూమి:** మండల కేంద్రమై కృష్ణ సాగర్ లో జాతీయ మాల మహానాడు బూర్గంపాడు యూత్ అధ్యక్షులు సల్వాది యశ్వంత్ ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు, పినపాక నియోజకవర్గ అధ్యక్షులు పిల్లి రవివర్మ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు పిల్లి రవి వర్మ పుట్టి శ్రీనివాసరావు వారు మాట్లాడుతూ తాను కొవ్వొత్తుల కరిగిపోతూ మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని కొనియాడారు

## ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



**ములకలపల్లి ఫిబ్రవరి 7 నవభూమి:** ములకలపల్లి మండలంలో ముకమామిడి పంచాయతీలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గడ్డం నాగరాజు(33) అనారోగ్యంతో మృతి చెందాడు. గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కొత్తగూడెం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలియపరచడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. నాగరాజు మృతితో ఆ కుటుంబం మరియు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి



**కారేపల్లి,నవభూమి, ఫిబ్రవరి 07**:కారేపల్లి మండల కేంద్రంలో లంబాడీల ఐక్యవేదిక (లైవ్) ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించాలని తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్ కు శుక్రవారం లంబాడి ఐక్యవేదిక (లైవ్) భద్రాద్రి జోనల్ (భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం) జిల్లాల ఇన్చార్జి బాలునాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ దేశ జనాభాలో 14 కోట్ల మంది ఉన్న బంజారాలు తెలంగాణలో కన్నుల పండుగగా ఈ వేడుక నిర్వహిస్తామన్నారు. బంజారాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సెలవును అధికారికంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిక్కుల ఆరాధ్యదైవమైన గురునానక్ జయంతి, మహమ్మద్ ప్రవక్త జయంతి ని ఇచ్చే సెలవుల్లో దీనికి సైతం చేర్చాలన్నారు. రాష్ట్రంలో 12 శాతం (40 లక్షల) జనాభా ఉండటంతో ప్రతి గ్రామంలో భోగ్ బండారో వేడుకను ఐక్యంగా కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. విషయాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తానని తాహసిల్దార్, ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బానోతు రాములు నాయక్, భూక్య సక్రియ నాయక్, ఆంగోత్ రవి (రాగుర్), భూక్య రంజిత్ నాయక్, వాంకుడోత్ రమేష్ నాయక్, బానోత్ శంకర్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నాయకులు భుక్య రమేష్, హాట్కర్ రాంబాబు, బానోత్ ప్రేమ్ నాయక్, అంగోత్ కుమార్, జగన్, చంటి, మోహన్, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**ములకలపల్లి ఫిబ్రవరి 7 నవభూమి:** ములకలపల్లి మండలం పాతగంగారం గ్రామంలో జరుగుతున్న తాటి వీరభద్రం కుమారుడు నవీన్ వివాహ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, నందమురి సురేష్, సోడెం గంగరాజు, తాటి పోతురాజు, తాటి రవి, మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

